W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
17-6-2025





## లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

### సీఎం రేవంత్ రెడ్డి

లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి నేలకొండపల్లి రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజతో కలిసి హాజరయ్యారు.

07



04

## 20 లక్షల ఇళ్లు నిర్మిస్తాం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

రాబోయే మూడున్నర ఏళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలం లోని గువ్వలగూడెం, కోరట్లగూడెం, మోటాపురం లో సోమవారం పర్యటించి...వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు.



06

## నోటీసులు రాజకీయ కక్ష్యే

### మాజీ మంత్రి వనమా

పరిపాలనలో విఫలమైన కాంగ్రెస్ పార్టీ కావాలనే ప్రతిపక్ష నేతలను తప్పుడు కేసుల్లో ఇరికించి విచారణ పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు మండిపడ్డారు.

# ప్రతి ఎకరాకు రైతు భరోసా

## తొమ్మిది రోజుల్లోనే అన్నదాతల ఖాతాల్లోకి రైతు భరోసా మొత్తం డబ్బులు జమ చేస్తాం

- రైతుల కోసం ప్రతి సంవత్సరం 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం
- కాంగ్రెస్ కు వ్యవసాయానికి విడదీయరాని అనుబంధం
- టిఆర్ఎస్ నేతలు పదేళ్లు పంట నష్టం పరిహారం గురించి పట్టించుకోలేదు

### రైతు నేస్తం సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



రానున్న తొమ్మిది రోజుల వ్యవధిలోనే రాష్ట్రంలోని అన్నదాతల అందరి ఖాతాల్లోకి రైతు భరోసా డబ్బులు మొత్తం జమ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన రైతు నేస్తం కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. రైతు నేస్తం సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీటనొక్కగానే రైతు ఖాతాల్లోకి టింగ్ టింగ్ మంటూ రైతు భరోసా నిధులు జమ అవుతాయని డిప్యూటీ సీఎం వివరించారు. రాష్ట్ర చరిత్రలో ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు.

### ఆత్మీయ భరోసా

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 12,000 చొప్పున ప్రజా ప్రభుత్వం చెల్లిస్తుంది అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రూపాయి, రూపాయి పోగుచేసి రైతులు, రాష్ట్ర ప్రజల పక్షాన సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. రైతుల కోసం ప్రజా ప్రభుత్వం ప్రతి సంవత్సరం 70 వేల కోట్ల చొప్పున ఐదు సంవత్సరాలలో మొత్తం 3.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు.

ఖమ్మం, మహా

05

# ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టండి!

## అధిక ధరలను వసూళ్లు చేస్తున్న బుక్ స్టాల్స్ పై చర్యలు చేపట్టాలి

- జీఎస్టీ బిల్లులు ఇవ్వని ఆ బుక్ స్టాల్స్‌పై కమర్షియల్
- అధికారులు దృష్టి సారించాలి
- పేరులోనే మెడికల్ షాప్... అమ్మేది మాత్రం నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు..
- ఔషధ నియంత్రణ అధికారుల రా.. ఇటు చూడరా...
- సామాజిక కార్యకర్త,న్యాయవాది కర్నె రవి



**(మణుగూరు -మహా):** మణుగూరు విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే ప్రతి సంవత్సరం లాగానే సబ్ డివిజన్ లో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యా లు పుస్తకాలు, ఫీజులు, యూని ఫాంల పేరుతో తల్లిదండ్రులను అడ్డంగా దోపిడీ చేస్తున్నారని, వేలాది రూపాయలు అడ్డగోలుగా ముక్కుపిండి గుంజుతున్నారని,సామాజిక కార్యకర్త,న్యాయవాది కర్నె రవి అందోళన వ్యక్తం చేశారు. పుస్తకాలు, యూనిఫాం పేరుతో ఈ ఏడాది గతంలో ఎన్నడూలేని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు కొందరు బుక్ స్టాల్స్ యజమానులతో కు మ్మక్కై దోపిడీ చేస్తున్నారని, వీరిపై తక్షణమే చర్యలు చేపట్టి విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం ఆయన మండల తహసిల్దార్ అద్దంకి నరేష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రవి మాట్లాడుతూ.. పట్టణంలో ఔషధ దుకాణం పేరుతో లైసెన్స్ పొందిన ఆ యజమానులు ఔషధాలను విక్రయిస్తూనే, మరోవైపు పాఠ్యపుస్తకాలు, నోటు బుక్కులు విక్రయిస్తున్నారని, మండిపడ్డారు . ఔషధ దుకాణంలో పాఠ్యపుస్తకాలను ఎలా విక్రయిస్తారో ఔషధ నియంత్రణ అధికారులు సమాధానం చెప్పాలనినిలదీశారు. ఒక్కో విద్యార్థి నుంచి తరగతులను బట్టి రూ. 3వేల నుంచి రూ. 4వేలు వరకు పుస్తకాల కోసం, యూనిఫాంకు రూ. 5 నుంచి రూ. 6 వేలు వసూళ్లు చేస్తున్నారని, తీరా తల్లిదండ్రులు బిల్ అడిగితే కాలి పేపర్ పై రాసి ఇస్తూ ఏజెన్సీ ప్రజలను నిలువునా దోసుకుంటు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీఎస్టీ బిల్లును మాత్రం ఇవ్వకుండా విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రతి దుకాణ యజమాని జిఎస్టి బిల్లుతో వ్యాపారం చేస్తూ జీరో దందాకుతెర లేపుతున్నారని, దీనిపై తక్షణమే కమర్షియల్ టాక్స్ అధికారులు స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. మండలంలో ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడిని, బుక్ స్టాల్ యజమానుల ధన దహార్తినికి తహసిల్దార్ స్పందించి అడ్డు కట్ట వేయాలని ఆయన కోరారు. విద్యార్థుల తల్లి తండ్రుల బలహీనలతను ఆసరాగా తీసుకోని ప్రై వేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలు దోపిడీ చేస్తున్నారని, వీరిపై జిల్లా విద్యాశాఖ అధికారి, కమర్షియల్ టాక్స్ ఉన్నత అధికారులకు, ఆదాయపన్ను శాఖ అధికారుల కు,జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కోరుతామని రవి పేర్కొన్నారు. అలాగే పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్న ఔషధ దుకాణం లైసెన్స్ ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలు అతిక్రమించిన దుకాణాలపై చర్యలు చేపట్టాలని కోరారు. మరి వైపు నిబంధనలు పాటించకుండా వ్యాపారాలుచేస్తూ వినియోగదా రులకు జీఎస్టీ బిల్లులను ఇచ్చేందుకు నిరాకరిస్తున్న దుకాణాలపై బుక్ స్టాల్స్ పై కమర్షియల్ అధికారులు దృష్టి సారించాలని లేనిచో ఆ శాఖ ఉన్నత అధికారులకు పిర్యాదు చేస్తామని రవి పేర్కొన్నారు.

# క్లినికల్ శిక్షణ కొరకు జూన్ 28లోగా దరఖాస్తు చేసుకోవాలి

**ఖమ్మం,మహా:** ఇంటర్మీడియట్ ఎం.ఎల్.టి. ఒకేషనల్ కోర్సులో మార్చి 2020 నుండి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు ఒక సంవత్సరం క్లినికల్ శిక్షణ ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, తిరుమలాయపాలెం, మధిర, వైరా ఏరియా ఆసుపత్రులలో అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. రవి బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు తమ బయోడేటా ఫారంతో పాటు పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామ కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జత పరిచి, కలెక్టర్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జూన్ 28 లోగా అందజేయాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పేర్కొన్నారు.

# విద్యుత్ మరమ్మతుల సమయంలో జాగ్రత్తలు పాటించాలి



**ఖమ్మం క్రైమ్,మహా:** విద్యుత్ మరమ్మతుల సమయంలో కార్మికులు, ఉద్యోగులు సరైనటువంటి రక్షణ చర్యలు తప్పకుండా చేపట్టాలని ఖమ్మం విద్యుత్ శాఖ డివిజనల్ అధికారి ఎన్. రామారావు అన్నారు. సోమవారం ఇటీవల కాలంలో ఎన్పీడీసీఎల్ పరిధిలో పలుచోట్ల విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందిన విద్యుత్ ఉద్యోగులు, కార్మికులకు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపాన్ని తెలిపారు. ఇటీవల ప్రమాదంలో మరణించిన ఉద్యోగ,కార్మికులు తగినటువంటి రక్షణ చర్యలు తీసుకొనక పోవడం వల్ల మాత్రమే చనిపోయారని, మరమ్మతులు చేసే సమయంలో తప్పనిసరిగా సబ్ స్టేషన్ నుండి అనుమతి తీసుకుని మాత్రమే పనిచేయాలని ఆయన అన్నారు. లైన్ మరమ్మతులు చేసే సమయంలో ఒకటికి రెండుసార్లు విద్యుత్ వస్తుందా లేదా అనేది పరిశీలించాలని కొన్ని ప్రదేశాలలో రెండు ట్రాన్స్ఫార్మర్లు కలిపి లైన్ ఉంటే అక్కడ రెండు ట్రాన్స్ఫారాలను పరిశీలించి సబ్ స్టేషన్ కు సమాచారం ఇచ్చిన తర్వాతనే పనిచేయాలని ఆయన సూచించారు. ఖమ్మం టౌన్ డివిజనల్ కార్యాలయం నందు జరిగిన ఈ కార్యక్రమంలో ఏఈ టెక్నికల్ శ్రీనివాసరావు, ఏఈ కమర్షియల్ మమత, జేఈవో ఇందిరా, మహేష్ శ్రీనివాసు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# 60 కుటుంబాల బీజేపీ లో చేరిక



**ఖమ్మం-మహా :** త్రీటౌన్ మండల అధ్యక్షురాలు దార్ల మల్లేశ్వరి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో 11 ఏళ్ల ప్రస్థానం సంకల్ప సభ కార్యక్రమం వెంకట సాయి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు పాల్గొని ఇతర పార్టీల నుండి త్రీ టౌన్ ప్రాంతానికి చెందిన 60 కుటుంబాలను బీజేపీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు . వేముల వెంకటేష్ , వేముల ఇంద్రయ్య, వేముల కొండల్, చల్లా విజయ్, జ్యోతి, భూలక్ష్మి, శ్వేత, ఉప్పమ్మ నాయకత్వం లో కాషాయ కండువాలు ధరించారు. భాజపా పార్టీ నమ్మకంతో దేశానికి సేవ చేయాలనే భావంతో వారు బీజేపీ లోకి చేరడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తా వెంకటేశ్వర్లు , పిట్టల వెంకట నరసయ్య ముదిరాజ్ , రేఖా సత్యనారాయణ యాదవ్ , పమ్మీ అనిత , నల్లగట్టు ప్రవీణ్ కుమార్ , నెల్లూరి బెనర్జీ , వీరవల్లి రాజేష్ , రుద్ర ప్రదీప్ పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలుపై అవగాహన



**ఖమ్మం క్రైమ్, మహా:** ట్రాఫిక్ నియమాలను పాటించడం అనేది వ్యక్తిగత భద్రతకు సంబంధించిన విషయం మాత్రమే కాకుండా సమాజానికి దోహదపడే మార్గమని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అన్నారు.రోజువారీ జీవితంలో ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత పై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రిక్కబజార్ స్కూల్ లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ...ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను విద్యార్థులకు చిన్న వయస్సులోనే నేర్పించడం ద్వారా, విద్యార్థులలో క్రమశిక్షణ మరియు బాధ్యతలను గుర్తు చేస్తాయని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం ద్వారా ట్రాఫిక్ సజావుగా సాగుతుందని, అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని, తద్వారా అందరికీ సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించవచ్చని అన్నారు. అందులో భాగంగానే సోమవారం స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించిన ఆనంతరం నగరంలోని పలు రోడ్లపై ట్రాఫిక్ నియంత్రణకు పాటించాల్సిన నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ, ఆర్ ఐ సాంబశివరావు,ఎస్సై రవి,రాము తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు పరిష్కరించాలి

## ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం,మహా:** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలని, నిబంధనల ప్రకారం మనం ఏదైనా దరఖాస్తు పరిష్కారం చేయలేని సమయంలో కారణాలు తెలియజేస్తూ స్పష్టమైన సమాధానం ఇవ్వాలని అన్నారు. ప్రజావాణి దరఖాస్తులను జిల్లా అధికారులు పక్కాగా ట్రాక్ చేయాలని, మండలాల పరిధి నుంచి వచ్చే సమాధానాలు ఎలా ఉంటున్నాయో క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం కావాలని అన్నారు. ట్విట్టర్, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా సత్వరమే పరిష్కరించాలని అన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను ఆన్ లైన్ చేస్తూ ట్రాక్ చేయాలని, ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, అత్యవసర పరిస్థితుల్లో రాలేని పక్షంలో ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి సోమవారం నాడు ప్రజావాణి తర్వాత వివిధ శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో చాలా మంచి స్టాఫ్ ఉందని, భవిష్యత్తులో మంచి పని తీరు కొనసాగించాలని అన్నారు.వేంసూర్ మండలం బీరపల్లి గ్రామ ప్రజలు తమ గ్రామంలో ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం జరుగుతుందని, వాటిని వెంటనే నిలిపివేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వేంసూరు మండలం తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకొని రిపోర్ట్ సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరం శ్రీరామ్ హిల్స్ ప్రాంతానికి చెందిన వనమా ఉషారాణి ధంసలాపురం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 194 లో 2 ఎకరాల వ్యవసాయ భూమి 2008 లో రిజిస్ట్రేషన్ చేసుకున్నానని, ఆ భూమిని ఇతరులు ఆక్రమించారని, భూ భారతి చట్టం ప్రకారం ఆ పట్టా పాస్ పుస్తకం రద్దు చేసి తన పేరున పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు నిబంధనల ప్రకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలతోనే సమస్యల పరిష్కారం



**ఖమ్మం, జూన్ 16,మహా :** పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని సిపిఐ ఖమ్మం నగర కార్యదర్శి –ఎస్ కె జానిమియా తెలిపారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని వన్ టౌన్ లో నెలకొన్న సమస్యలను వెంటనే –పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మం నగరంలోని 19వ డివిజన్లో వన్టేన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జానిమియా మాట్లాడుతూ వన్టేన్ ప్రాంతంలో ప్రజలు పలు –సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రధానంగా డ్రైనేజీ, రోడ్ల సమస్య అధికంగా ఉందన్నారు. 19వ డివిజన్లో నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించడం లేదని ఆయన విమర్శించారు. నిర్మాణ పనులను అధికారులు –పర్యవేక్షించకపోవడంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు చేపడుతున్నారని ఆయన తెలిపారు. గతంలో ఉన్న –రోడ్లపైనే మరల రోడ్లు వేస్తున్నారని ఇప్పుడు ఆ రోడ్లు తగ్గించి పోయవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా ఎంపి నగర్లో పాడైపోయిన రోడ్ల స్థానంలో వాటిని తొలగించకుండానే వాటిపైనే రోడ్లు వేస్తున్నారని అయిన అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి పగడాల మల్లేష్, వన్టేన్ ఏరియా కార్యదర్శి వరదా నర్సింహారావు, మాలకొండయ్య, సామేలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన సయ్యద్ సాదిక్ అలీ



**ఖమ్మం జూన్ 16, మహా:** ట్రాన్స్కో ఏడిఈ మొహమ్మద్ యాసిన్, రెహనాల దంపతుల చిన్నారులు ఆయేషా నుజాహత్, సోహెబ్ పాషా (హాఫీఖా) పంచెకట్టు వేడుక భద్రాద్రి కొత్తగుండెం జిల్లా కేంద్రంలో సోమవాసం ఘనంగా జరిగింది.. ఈ సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతి అధ్యక్షులు జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదికలి సాదిక్ అలీ దంపతులు చిన్నారులను ఆశీర్వదించి, చిన్నారులకు మంచి భవిష్యత్తు ప్రసాదించాలని కోరుతూ.. దువా ద్వారా అల్లాహ్ ను వేడుకున్నారు... ఈకార్యక్రమంలో సయ్యద్ షఫి, రాజ్యాంగ పరిరక్షణ వేదిక. వనం వారి కృష్ణాపురం గౌరవ సలహాదారులు. జలగం నగర్ ఆర్ పి వి గౌరవ సలహాదారులు ఇబ్రహీం, కూసుమంచి ఆర్ పి వి మండల అధ్యక్షులు కలీమ్, షేక్ మున్నా తదితరులు పాల్గొన్నారు..

## సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతిపత్రం



**ఖమ్మం- మహా:** జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల బలోపే తానికి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ప్రభుత్వ నిబంధనలు పాటించని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పీడీఎస్ యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కి గ్రీవెన్స్ లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మందా సురేష్ మాట్లాడుతూ తెలంగాణ లో నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైనదనీ, అనేక ఆకాంక్షలతో, మంచి భవిష్యత్ లక్ష్యంగా విద్యార్థులు విద్యాసంస్థలకు చేరుకుంటారని అన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమం

**చింతకాని, జూన్ 16 (మహ):** మండల పరిధిలోని నాగులవంచ రైతు వేదిక నందు జరిగిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో మండల్ తాసిల్దార్ కూరపాటి అనంతరాజు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగం, మంత్రుల ప్రసంగాలతోపాటు వ్యవసాయ అధికారుల సూచనలను రైతులు తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శేషగిరిరావు, ఏఈఓ కళ్యాణి ,ఏఈఓ కార్తీక్,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, వివిధ గ్రామాల రైతు సంఘం నాయకులు పరస గాని లక్ష్మణ్,తోటకూర వెంకట నరసయ్య, ముత్తినేని వెంకటేశ్వరరావు, ఎల్లంపల్లి సతీష్, ఆలస్యం రవి, మద్దినేని వెంకటేశ్వరరావు, ఆలస్యం శ్రీను, కొరివి వీరయ్య, అయినాల నాగేశ్వరరావు ,కోలేటి పెద్ద బ్రహ్మం, నాగులవంచ, సీతంపేట , తిమ్మినేని పాలెం, చిన్నమండవ, తిరుమలాపురం, పాతర్లపాడు గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజన తండాలో ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయండి



**కూసుమంచి, జూన్ 16, మహా:** గిరిజన తండాలో ఉన్న ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో ఇంగ్లీష్ విద్యతో పాటు కనీస సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలో లాల్ సింగ్ తండా ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలను సందర్శించారు, విద్యార్థులను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి కావాలంటే కనీస సౌకర్యాలు టీచర్ పోస్టులు తాగునీటి సౌకర్యం మౌలిక ఏమైనా సౌకర్యాలు కల్పిస్తే అభివృద్ధి అవుతాయని ఆయన తెలిపారు, ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రత్యేకమైన నిధులు కేటాయించి పేద విద్యార్థులకు విద్యను అందించడానికి ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని ఆయన కోరారు, ఉపాధ్యాయులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు, పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్, ఇంగ్లీష్ టీచర్లతో పాటు పిటి పోస్టు కావాలని విద్యార్థులు తమ దృష్టికి తీసుకొచ్చారని ఆయన తెలిపారు, మౌలికమైన సమస్యల పరిష్కారాన్ని ప్రభుత్వం చాలా చూపాలని తగిన స్థాయిలో నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కృషి చేయాలని కోరారు, కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు రామచంద్ర, సిద్ధూ, బాదావత్ సైదులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం రేగుల తండా గ్రామంలో విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. తేజావత్ కిషన్ 56 సం"వ్యక్తి స్నానానికి వెళ్లి బట్టలను వేసుకుని క్రమంలో దండానికి విద్యుత్ సరఫరా కావడంతో కరెంట్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాడు అసమనంలో ఇంట్లో వారు ఎవరూ లేరు ఉదయం చూసేసరికి మృతి చెంది ఉన్నాడు కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని మృతి దేహాన్ని పరిశీలించారు.

FOLLOW: @ANNTELUGU
17-6-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు





# రాబోయే మూడున్నర ఏళ్లలో 20 లక్షల ఇళ్లు నిర్మిస్తాం

## రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి

**నేలకొండపల్లి, జూన్ 16 మహా:** రాబోయే మూడున్నర ఏళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలం లోని గువ్వలగూడెం, కోరట్లగూడెం, మోటాపురం లో సోమవారం పర్యటించి...వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....మన ప్రభుత్వం పేదోడీ కి అండగా నిలుస్తుందనిఎ అన్నారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఉచిత విద్యుత్, గ్యాస్ ను అందిస్తున్నట్లు తెలిపారు. పేదలకు జబ్బు చేస్తే రూ.10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. గత - ప్రభుత్వం పదేళ్లలో రూ.17 వేల కోట్లు మాఫీ చేస్తే... ఇందిరమ్మప్రభుత్వం పది నెలలోనే రూ.21 వేల కోట్లు మాఫీ చేసినట్లు తెలిపారు. సన్న వడ్ల కు రూ.500 బోనస్ ను అందిస్తున్నట్లు పేర్కోన్నారు. పేదలకు సన్నరకం బియ్యం ను అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో నాలుగున్నర లక్షల ఇళ్లకు రూ.22 వేల 500 కోట్లు తో ప్రతీ నియోజకవర్గానికి 3,500 ఇల్లు ఇచ్చినట్లు తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేస్తామని అన్నారు. జిల్లా ను మరింత అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్తాం...కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి. ఖమ్మం జిల్లా లో కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటి కార్యక్రమం కు హజరు కావటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా ను అభివృద్ధి లో మరింత ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, భద్రయ్య, కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజి పాల్గొన్నారు.

# ప్రతి పంచాయతీ పై బీజేపీ జెండా ఎగరాలి



**నేలకొండపల్లి, జూన్ 16 మహా:** ప్రతీ పంచాయతీ పై బీజేపీ జెండా ఎగరేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. మండలం లోని కొంగర, రాయగూడెం గ్రామాలలో సోమవారం పర్యటించారు. పీఎం విశ్వకర్మ పథక ద్వారా మంజూరైన యూనిట్లు ను లబ్దిదారులకు పంపిణీ చేశారు. వివిధ పార్టీలకు చెందిన పలు కుటుంబాలు పార్టీలో చేరారు. వీరికి కండువా కప్పి సాదరంగా అహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అన్ని స్థానాలలో పోటీ చేస్తుందని అన్నారు. సర్పంచ్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ స్థానాలలో పోటీ చేసి విజయం సాధించేందుకు ఇప్పటి నుంచే కార్యచరణ ను చేపట్టాలని సూచించారు. ప్రతీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. మండలం లో పార్టీ తిరుగులేని శక్తి గా నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటికి వెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లేబోయిన గోవిందరావు, ఉపాధ్యాక్షుడు కోండా హర్ష, శేషగిరి, కాళంగి వెంకటేశ్వర్లు, సూరేపల్లి వెంకటేశ్వర్లు, రామారావు, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా రైతులు హుషారుగా ఉన్నారు



**నేలకొండపల్లి, జూన్ 16 మహా:** ఖమ్మం జిల్లా రైతులు హుషారు గా ఉన్నారని... తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో వీసీ ద్వారా నేలకొండపల్లి రైతు వేదికలో పాల్గొన్న చెన్నారం గ్రామానికి చెందిన ఆదర్శ రైతు మంకెన రామకృష్ణ తో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.... ఆదర్శ రైతు తన అనుభవాలను సీఎంకు, మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు...ఖమ్మం జిల్లా రైతులు హుషారు గా ఉన్నారు...మీకేంటి వ్యవసాయ శాఖ, ఆర్థిక శాఖ, రెవిన్యూ శాఖ లు అన్ని మీకే ఉన్నాయి. ఇంకేమీ కావాలన్నారు. జిల్లా రైతులు పంటలు బాగా పండించి... ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ, జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య, ఏడీఏ బీ.సరిత, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు తదితరులు పాల్గొన్నారు.





# మోదీ పాలనకు ప్రజా మద్దతు

**కొణిజర్ల, మహా:** విరాట్ భారత్ అమృత కాలం సేవ, సుసంపన్నత, సూపరిపాలన అనే ధ్యేయాలతో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సంకల్ప సభల శ్రేణిలో భాగంగా, ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామంలో ప్రత్యేక సభ ఆదివారం ఘనంగా నిర్వహించబడింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 ఏళ్ల విజయవంతమైన పరిపాలనను పురస్కరించుకొని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజోపయోగ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ సభకు మండల బీజేపీ అధ్యక్షులు కవిడ్ మురళీకృష్ణ ఆధ్వర్యం వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి బండారు నరేష్ , బీజేపీ జిల్లా నాయకుడు తుప్పతి మల్లికార్జున్ హాజరయ్యారు. అలాగే మండల ఉపాధ్యక్షులు యాసా సత్యనారాయణ, నోముల జనార్దన్, కవిడ్ రాంబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మోడీ పాలన = అభివృద్ధి పాలన: మోదీ పాలనలో భారత్ విశ్వగురువుగా ఎదుగుతోందని, వ్యవస్థలలో పారదర్శకత పెరిగిందని, అవినీతి రహిత పాలనకు ఇది మార్గదర్శకంగా నిలుస్తోందని తుప్పతి మల్లికార్జున్ అన్నారు.

# ఎస్సై రామారావు మానవత్వం

**వైరా, మహా:** వైరా ఎస్సై పుష్పాల రామారావు కేవలం విధులు మాత్రమే కాదు, మానవత్వంతో కూడిన సేవలు కూడా చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు, మధుమేహం, విద్యుత్ షాక్ ల వల్ల కాళ్లు కోల్పోయిన ఆరుగురికి కృత్రిమ కాళ్లు ఇప్పించి పెద్ద మనసు చాటుకున్నారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలకు చెందిన బాధితుల వివరాలు తెలుసుకున్న రామారావు, మంగళగిరిలోని రోటరీ క్లబ్ సాయంతో క్యాంప్ ఏర్పాటు చేయించారు. అక్కడ వారికి కొలతలు తీసి అధునాతన కృత్రిమ కాళ్లు అమర్చారు. వీటితో వారు సాధారణంగా నడవడమే కాదు, బైక్ కూడా నడపగలగడం విశేషం. సాయం అందుకున్న బాధితులు వైరా స్టేషన్‌కి వచ్చి ఎస్సైకు కృతజ్ఞతలు చెప్పారు. పోలీసు డ్యూటీలో ఉండిపోయినా, ప్రజల పట్ల ఈ మానవత్వం అందరిలో ప్రశంసలు పొందుతోంది.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సకాలంలో జరగాలి



**కామేపల్లి , మహా:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలని ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండల పరిధిలోని జోగ్గూడెం గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు సకాలంలో పూర్తి చేయాలని పేర్కొన్నారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ప్రజలను చైతన్య పరుస్తూ పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ గృహాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీపీ జర్పుల లక్ష్మణ్ నాయక్ జోగ్గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు హట్కర్ శంకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో సాహితి విద్యార్థుల ర్యాంకుల పంట

**ఇల్లెందు , మహా:** ఇంటర్ బోర్డ్ సోమవారం ప్రకంటించిన అడ్వాన్స్ ఇంటర్ ఫలితాలలో సాహితీ జూనియర్ కళాశాల ప్రభంజనం సృష్టించింది . ఏం పి.సి ప్రధమ సంవత్సరం లో సాదియ తస్వీర్ 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి స్టేట్ 2 వ ర్యాంక్ కైవసం చేసుకుంది . అదే విభాగం లో బత్తిని కావ్య శ్రీ 466/470 మార్కులతో స్టేట్ 3 వ ర్యాంక్ సాధించింది. సి ఈ సి ప్రధమ సంవత్సర విభాగం లో 500 మార్కులకు గాను 494 మార్కులు సాధించి స్టేట్ 2 వ ర్యాంక్ తో ప్రభంజనం సృష్టించిన విద్యార్థులు హర్షిత శర్మ 494/500,గుగులోత్ విఘ్నేష్ 494/500, అదే విభాగం లో ప్రదీప్ 491 మార్కులు సాధించాడు.బై పి సి విభాగం లో మొహమ్మద్ షాహెస్త 440 మార్కులకు గాను 435 మార్కులతో స్టేట్ 4 వ ర్యాంక్ కైవసం చేసుకుంది.మాహీన్ జబీన్ 430/440 మార్కులు సాధించింది.

## కక్ష సాధింపుతోనే కేటీఆర్‌కి నోటీసులు



**ఇల్లెందు , మహా:** విచారణ పేరుతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని వేధించడానికి కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను విచ్ఛిన్నం చేస్తూ, ఫార్ములా ఈ రేస్ కేసులో ఏసీబీ విచారణకు హాజరవుతున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి సంఘీభావంగా మద్దతు పలకాలని భారత రాష్ట్ర సమితి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఇచ్చిన పిలుపు మేరకు ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఇంచార్జ్ హరిప్రియ నాయక్ బి ఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో సోమవారం ఇల్లందు నియోజకవర్గ పార్టీ శ్రేణులతో కలిసి హైదరాబాదులోని తెలంగాణ భవన్ కి తరలి వెళ్ళారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ మాట్లాడుతూరాజకీయ కక్ష సాధింపులతోనే కాంగ్రెస్ ప్రభుత్వం భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి నోటీసులు పంపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఇంకుడు గుంతలు పరిశీలిస్తున్న సెంట్రల్ టీమ్ సభ్యులు



**ఇల్లెందు , మహా:** మున్సిపాలిటీ పరిధిలో 155 ఇంకుడు గుంతలు తవ్వించ డం జరిగింది.వీటి తో పాటు ఇంటి యజమానులను ప్రోత్సహించి కొందరి చేత సొంతంగా ఇంకుడు గుంతల నిర్మా ణం చేయించడం జరిగింది. వాటిని జలశక్తి అభియాన్ సైట్ నందు నమోదు చేయడం జరిగింది. వాటిని పరిశీలించుటకు సెంట్రల్ టీం సోమవారం ఇల్లందు పట్టణంలో 24 వార్డులో తిరిగి ఇంకుడు గుంతలు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ మురళి, డిఆర్డిఏ నుండి రాజు టెక్నికల్ అసిస్టెంట్, వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## సింగరేణిలో యోగా కార్యక్రమాలు



**ఇల్లెందు ,మహా:** ఇల్లందు ఏరియా లో అంతర్జాతీయ యోగా దినోత్సవం సంధర్భముగా యోగా శిక్షణా తరగతులుజూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించు కొని భారత ప్రభుత్వము కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు కోల్ ఇండియా అనుబంధ బొగ్గు సంస్థల నందు 14.06.2025 నుండి 20.06.2025 నిర్వహించే యోగా బూట్ క్యాంపుల నిర్వహణ లో భాగముగా సోమవారం ఇల్లందు ఏరియాలోని మైన్స్ అండ్ డిపార్ట్మెంట్స్ నందు జిఎం ఆఫీస్ ల నందు యోగా శిక్షకులచే ఉద్యోగులకు యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. అదే విధముగా జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున ఉదయం ఇల్లందు ఏరియా ఉద్యోగులచే మెగా యోగా కార్యక్రమం నిర్వహించబడును.ఈ కార్యక్రమములో అన్ని మైన్స్ డిపార్ట్మెంట్ల అధికారులు ఉద్యోగులు యోగా మాస్టర్ పాల్గొన్నారు.

## సాక్షికి దాసరి గోపాల్ కృష్ణ ఆధ్వర్యంలో సన్మానం



**ఇల్లందు,మహా:** మొన్న ఇల్లందులో జరిగిన రాష్ట్రస్థాయి. డాన్స్ కాంపిటీషన్ ( వెంకట్ డాన్స్ అకాడమీ) వారి ఆధ్వర్యంలో ఇల్లందు (సత్యనారాయణ పురం) కి చెందిన లిన సాక్షిక చిన్నారీ ఈ కాంపిటీషన్లో పాల్గొని ఉత్తమ ప్రదర్శన చేసి పలువురి ప్రశంసలు పొందారు. లిన సాక్షిక కి దాసరి గోపాల్ కృష్ణ సన్మానం చేశారు. నృత్య చిన్నారులకి వెంకటేష్ మాస్టర్, దాసరి గోపాల్ కృష్ణ , శ్రావణ్, నటరాజ్ తల్లిదండ్రులు రాజేష్ , ప్రియాంక అభినందనలు తెలియజేశారు..



# రైతు పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా

- తొమ్మిది రోజుల్లోనే అన్నదాతల ఖాతాల్లోకి రైతు భరోసా మొత్తం డబ్బులు జమ చేస్తాం
- రైతుల కోసం ప్రతి సంవత్సరం 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం
- కాంగ్రెస్ కు వ్యవసాయానికి విడదీయరాని అనుబంధం
- టిఆర్ఎస్ నేతలు పదేళ్లు పంట నష్టం పరిహారం గురించి పట్టించుకోలేదు
- దయ్యాలు వికటాట్టహాసం చేస్తున్నాయి.. వాటిని ఊరి పొలిమేరలోకి రాకుండా తరిమి కొట్టండి
- రైతు నేస్తం సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మం, మహా:** రానున్న తొమ్మిది రోజుల వ్యవధిలోనే రాష్ట్రంలోని అన్నదాతల అందరి ఖాతాల్లోకి రైతు భరోసా డబ్బులు మొత్తం జమ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన రైతు నేస్తం కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. రైతు నేస్తం సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీటనొక్కగానే రైతు ఖాతాల్లోకి టింగ్ టింగ్ మంటూ రైతు భరోసా నిధులు జమ అవుతాయని డిప్యూటీ సీఎం వివరించారు. రాష్ట్ర చరిత్రలో ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. రాష్ట్రంలోని సాగు యోగ్యమైన, రైతన్నలు సాగు చేసుకుంటున్న ప్రతి ఎకరాకు రైతు భరోసా మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ఎన్ని ఎకరాలు సాగు చేస్తే ఆ మొత్తం ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ అవుతాయి, ఎలాంటి లిమిట్ లేదు అన్నారు. రాష్ట్రంలో సాగులో ఉన్న 1.49 కోట్ల పైబడి ఎకరాలకు ఎకరాకు 12 వేల చొప్పున రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ అవుతాయి అన్నారు. భూమిలేని నిరుపేదలు వారు వ్యవసాయ కూలీలుగా ఉంటూ రైతుల పక్షాన నిలబడుతున్న పేదలకు కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 12,000 చొప్పున ప్రజా ప్రభుత్వం చెల్లిస్తుంది అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రూపాయి, రూపాయి పోగుచేసి రైతులు, రాష్ట్ర ప్రజల పక్షాన సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. రైతుల కోసం ప్రజా ప్రభుత్వం ప్రతి సంవత్సరం 70 వేల కోట్ల చొప్పున ఐదు సంవత్సరాలలో మొత్తం 3.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇలా ఒకటి తర్వాత ఒకటి సంక్షేమ పథకాలు అమలు చేసుకుంటూ పోతే ఇక మాకు పుట్టగతులు ఉండవని పదేళ్లు పాలించిన వారు ప్రజా ప్రభుత్వం పై బురదజల్లే కార్యక్రమాన్ని చేపట్టిన విషయం రాష్ట్ర ప్రజలు గుర్తించాలి అన్నారు. అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుల కోసం ఈ ప్రభుత్వం నిటారుగా నిలబడింది అన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు అరచేతిలో పెట్టుకొని ఆశీర్వదించి కాపాడు కోవాలని పిలుపు నిచ్చారు. ప్రజలకు కావాల్సిన సహాయ, సహకారాలు అందిస్తుం టే టిఆర్ఎస్ నేతలు కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారు.. వారు దయ్యాలు అని ఆ పార్టీ నేతలే చెప్పారు, ఆ దయ్యాలు నేడు వికటాట్టహాసం చేస్తున్నాయి, దయ్యాలు ఊర్లో ఉంటే అరిష్టం ఆ దయ్యాలను ఊరి పొలిమేరలోకి రానివ్వకుండా తరిమికొట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రైతులు సుభిక్షంగా ఉండాలి పంటలు పచ్చగా పండాలి రైతన్నలు ఆనందంగా ఉండేందుకు రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుంది అని తెలిపారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అన్నారు. రైతులు అంటేనే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటేనే రైతులు అని డిప్యూటీ సీఎం తెలిపారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలకు విడదీయరాని అనుబంధం ఉంది అని అన్నారు. ఉచిత కరెంటు, రుణమాఫీ, పంటలకు మద్దతు ధర, మద్దతు ధరకు తో పాటు సన్నధాన్యం సాగు చేసిన రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్ చెల్లిస్తున్నామని తెలిపారు. ఎవరు ఊహించని విధంగా గత ప్రభుత్వాలు తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు ఏ ఒక్కటి ఆపకుండా రైతు సోదరుల కోసం అనేక కొత్త పథకాలు అమలు చేస్తున్నాం అన్నారు అధికారంలోకి వచ్చిన మూడు నాలుగు నెలల వ్యవధిలోనే రైతు రుణమాఫీ కింద 21 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసాం అన్నారు.



# కేటీఆర్‌కు ఎసిబి నోటీసులు రాజకీయ కక్షే

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 16 (మహా):** పరిపాలనలో విఫలమైన కాంగ్రెస్ పార్టీ కావాలనే ప్రతిపక్ష నేతలను తప్పుడు కేసుల్లో ఇరికించి విచారణ పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు మండిపడ్డారు. ఫార్ములా - ఈ రేసు కేసులో మళ్లీ కేటీఆర్‌కు ఎసిబి నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ సర్కార్ 18నెలలుగా రాష్ట్రానికి చేసిందేమి లేదన్నారు. ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారెంటీలు ఇంకా అమలు కాలేవని వాటిని ప్రశ్నిస్తున్నందుకే కేటీఆర్ మీద ఇలా రాజకీయ కక్ష్యలో భాగంగా నోటీసులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ సర్కార్ కు ప్రజల్లో ఉన్న వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు ఇలాంటి చర్యలకు పూనుకుంటున్నారని తెలిపారు. పదే పదే కేటీఆర్ ను లక్ష్యంగా చేసుకొని నోటీసులు ఇవ్వడం పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో చేసిన చర్య అని దుయ్యబట్టారు. ఇది రాజకీయంగా వేధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంచుకున్న మార్గమన్నారు. ఫార్ములా - ఈ రేసు వంటి గ్లోబెల్ ఈవెంట్ హైదరాబాద్‌లో నిర్వహించి నగరాన్ని ప్రపంచ పటంలో పెట్టిన ఘనత కేటీఆర్‌కు దక్కుతుందన్నారు. ఈవెంట్ వల్ల హైదరాబాద్ పేరు ప్రఖ్యాతులు రావడంతో పాటు టూరిజం పెరిగిందని ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందని తెలిపారు. అలాగే దాదాపు 700 కోట్ల పెట్టుబడులు వచ్చాయని వివరించారు. ఇప్పటికే ఏసీబీ విచారణకు పిలువగా అధికార యంత్రాంగం అడిగిన అన్ని వివరాలు కె టి ఆర్ ఇప్పటికే అందించారన్నారు. మళ్లీ అదే విషయంపై పదే పదే నోటీసులు ఇచ్చి వేధింపులకు గురిచేయ్యాలని చూస్తే యావత్ తెలంగాణ సమాజం ఊరుకోదన్నారు. నోటీసులు ఇచ్చి విచారణ పేరుతో కేటీఆర్‌పై ప్రజల్లో అపోహలు సృష్టించాలనే కుట్రకు కాంగ్రెస్ తెర లేపిందన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి మరల్చేందుకు రాజకీయంగా ప్రత్యర్థులపై కుట్రలు చేస్తూ నిరుద్యోగం, ఇచ్చిన హామీల అమలులో విఫలం వంటి అంశాలనుంచి దృష్టి మళ్లించడమే దీని వెనుక అసలైన ఉద్దేశమన్నారు. ఈనెల 20-21 తేదిల్లో ఇంగ్లాండ్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో జరుగనున్న ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం నిర్వహించే సదస్సులో ముఖ్యవక్తగా కేటీఆర్‌ను ఆహ్వానించడంతో రేవంత్ రెడ్డికి కండ్లు మండుతున్నాయని దుయ్యబట్టారు. అందుకే ఇలా నోటీసులు పేరుతో రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు. ఫార్ములా -ఈ రేసు మీద దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ వారు హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రపంచ అందాల పోటీలకు రాష్ట్ర ఖజానా నుంచి రూ. 300 కోట్లు ఖర్చుపెట్టింది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఈవెంట్ వల్ల రాష్ట్రానికి ఏం ప్రయోజనమని అడిగారు.

## రైతు నేస్తం కార్యక్రమంలో సీఎం రేవంత్ రైతులతో ముఖాముఖి

**టేకులపల్లి - మహా:** మండలంలోని ప్రేగళ్ల పాడు, బోడు, ముత్యాలపాడు క్రాస్ రోడ్, రైతు వేదికలలో రాష్ట్ర ప్రభుత్వం 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభోత్సవ కార్యక్రమం ను ప్రత్యక్ష ప్రసారం వీక్షించారు, రైతు భరోసా పథకం రాష్ట్ర రైతులందరికీ ఈరోజు నుంచి రైతుల ఎకౌంట్లో డబ్బులు జమవుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ రైతుల అకౌంట్లో రైతు భరోసా జమవుతుందని తెలిపారు పలువురు రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్, అన్నపూర్ణ, స్రవంతి, విద్యుత్ ఏ ఈ కన్నయ్య, ఏవోలు ప్రవీణ్, శ్రావణి, భాగ్యశ్రీ, రమేష్, రెహానా, సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, పొన్నూరు ప్రేమ చారి పాల్గొన్నారు



## అధికారుల సమస్యపై కృష్ణయ్యకు వినతి



**ఇల్లెందు , మహా:** జనరల్ మేనేజర్ కార్యాలయంలో జి. యం.వి కృష్ణయ్య కి ఇల్లందు ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు ఏ.జి. శివప్రసాద్ అన్ని విభాగల అధికారులు తో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ వినతి పత్రంలో పి ఆర్ పి సమస్య గురించి, అలాగే ప్రమోషన్లు ట్రాన్సుర్ లు పారదర్శకంగా ఉండాలి అని అన్నారు.తదుపరి కార్యచరణంగా ఈ నెల 24 న బ్లాక్ బ్యాడ్జెస్ తో నిరసన, జూలై ఒకటవ తేదీన రిలే నిరాహార దీక్ష జూలై ఎడవ తేదీ నుండి వర్క్ టు రూల్ చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి. యం. రామస్వామి ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో ఘనంగా పెద్దమ్మతల్లి వార్షికోత్సవం



**కారేపల్లి, మహా:** కారేపల్లిలోని పురాతన దేవాలయమైన పెద్దమ్మతల్లి ఆలయం పునర్మిణం అనంతర 8వ వార్షికోత్సవంను ఘనంగా నిర్వహిస్తున్నారు. వార్షికోత్సవంలో రెండోవ రోజైన సోమవారం ఆలయంలో కుంకుమ పూజలు, హెూమగుండం కార్యక్రమాలను ఆలయ పుజారి మల్లిఖార్జునశర్మ ఆధ్వర్యంలో నిర్వహించగా దానిలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు-రమాదేవి దంపతులు పాల్గని పూజలు చేశారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని తహసీల్దార్ ఎస్.సంపత్‌కుమార్ ప్రారంభించారు. ఈసందర్బంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామస్తులు ఐక్యంగా ద్కెవకార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తురక రాంబాబు తురక నారాయణ, పేర్ని వెంకటేశ్వర్లు, తురక సాంబ తురక కోటి, సంపత్, ముక్క సీతారాములు, పాలిక లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## టియుసిఐ రాష్ట్ర మహాసభల కోసంసింగరేణిలో ప్రచారం




**ఇల్లెందు, మహా:** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ, రాష్ట్రప్రథమ మహాసభలు నిజామాబాదులో ఈనెల 21, 22 తేదీలలో జరగనున్నాయి. ఈ మహాసభలు విజయవం తం కొరకుసోమవారం ఇల్లందు సింగరేణి జెకే సివిల్ డిపార్ట్మెంట్లో కార్మికుల మస్టర్ వద్ద సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రగతి సింగరేణి కాంట్రాక్టు వర్కర్ యూనియన్, రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ మూడుసార్లు ప్రభుత్వాలలో, జీతాలు ఇవ్వకపోయినా సింగరేణి చెల్లిస్తున్న కనీసం ప్రకటన చేయకపోవడం వల్ల తీవ్రత ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. కాంట్రాక్ట్ కార్మికులు56డిపార్టుమెంటులలో 30 వేల మంది, కార్మికులు తమ రెక్కలు ముక్కలు చేసుకుని, సింగరేణికి లాభాలు తెచ్చి పెడుతున్నారని ఇలాంటి పేద కార్మికుల ఎడల ఎన్నికలొచ్చినప్పుడు మొసలి కన్నీరు కారుస్తూ తప్పుడు వాగ్దానాలు చేస్తు అధికారంలోకి వస్తున్నారనీ గద్దెనెక్కినంక జీతాలు పెంచకుండా కాలయాపన చేస్తున్నారని, ఈ సందర్భంగా ఆవేదన చెందారు. తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మికుల జీతాలు పెంచాలని డిమాండ్ చేసారు.ఈ సమావేశంలో, రాజేశ్వరి సైదా మంజు ఫాతిమా విజయ ప్రణయ్ మాధవి సుభద్ర ఎల్లమ్మ తరుణ్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## స్టాఫ్ వర్కర్స్ రాష్ట్రమహాసభల పోస్టర్ విడుదల

**ఇల్లెంద, మహా:** ఆర్ టీ సీ, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ రాష్ట్ర 4వ,మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ గోడ ప్రతులను ఇల్లందు ఆర్ టీ సీ డిపో వద్ద ఆవిష్కరించారుసోమవారం ఉదయం డ్యూటీ లోకి వెళ్ళే ఆర్టీసీ డిపో కార్మికుల అడ్డా పై సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 21,22 తేదీలలో ఖమ్మం నగరంలో ఆర్టీసీ ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర మహాసభ ల నేపథ్యంలో మహాసభ జయప్రదం చేయాలని కోరుతూ గోడ ప్రతులనుఆవిష్కరించారు.అనంతరం డిపో అధ్యక్షులు ఐ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, జిల్లా నాయకులు తాళ్లూరి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ ఆర్టీసి కార్మికులు సంక్షేమం కోసం, సంస్థ మనుగడ కోసం సీటు పనిచేస్తున్నారని మహాసభ జయప్రదం కోసం సంఘం బాధ్యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు జులై 9 తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు.

## జెకే 5 విస్తరణ పనులు అడ్డగించిన అఖిల పక్షం



**ఇల్లెందు , మహా:** జే కే ఓసీ విస్తరణ పనులు ప్రారంభించడానికి సింగరేణి అధికారులు పూనుకొని పూసపల్లి అడివి,పొలాలలో డోజర్ తెచ్చి పనులు చేస్తున్న విషయం తెలుసుకుని అక్కడికి చేరుకున్న సాగుదారులు అఖిలపక్షం నాయకులకు విషయం తెలిపారు. వెంటనే అఖిల పక్ష బృందం పని ప్రదేశానికి వెళ్లి నిర్వాసితులకు 2013 చట్ట ప్రకారం పరిహారం చెల్లించాలని సింగరేణి క్వార్టర్ల లో నివసిస్తు న్న వారికే అప్పగించాలని ఓసీ ప్రభావిత ప్రాంతాల్లో త్రాగు నీరు పారిశుధ్యం రోడ్లు డ్రైనేజీ పనులు ఇందిరమ్మ ఇళ్లు సింగరేణి సంస్థ ద్వారానే నిర్మించాలి నిర్వాసితులకు ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధిని కూడా సింగరేణి సంస్థ మౌలిక సదుపాయాలు కల్పించాలని,నిరుద్యోగ యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో అఖిల పక్ష నేతలు అబ్దుల్ నబి, పూనెం సురేందర్, మంచాలవెంకటేశ్వర్లు,వెన్నంపల్లి శ్రీనివాస్,హరికృష్ణ, దనసరి రాజు, తాండ్ర నాగరాజు, సదరం మహేష్, చందవత్ రమేష్, గుళ్ళ మొగిలి, గుళ్ళ సదయ్య,లాలు,సత్యనారాయణ, రాజు ,తదితరులు పాల్గొన్నారు.

## నూతన డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు ని కలిసిన ఎఐటియుసి కెంద్ర కమిటీ బృందం



**ఇల్లెందు, మహా:** ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ ఆద్వర్యంలో సింగరేణి సంస్థలో డైరెక్టర్ పర్సనల్ అండ్ వెల్ఫేర్ (పా ) బాధ్యతలు స్వీకరించిన గౌతమ్ పొట్రు ని సోమవారం యూనియన్ సెంట్రల్ కమిటీ ఇల్లందు బ్రాంచ్ కమిటీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. పలు కార్మికుల అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు సమస్యలపై స్పందించిన పా సమస్యల పరిష్కరంకొసం సంస్థ పురోభివృద్ధి కొరకు కలిసి పనిచెద్దాం అని తెలిపారు ప్రధానంగా ఇల్లందు జేకెఓసి బొగ్గు తీసేపనులు సింగరేణి చేపట్టాలని వారి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు ఈకార్యక్రమంలో అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, దాసరి రాజారాం, వైవీ రావు, రాంగోపాల్, అజ్మీరా కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## అంగన్‌వాడీలలో అక్షరాభ్యసం



**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలంలో అంగన్‌వాడీ కేంద్రాలలో అక్షరాభ్యసన కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. మూడేండ్లు నిండిన చిన్నారుల చేత గుడి, బడులలో వేదపండితులు, పెద్దల ఆశీర్వాదంతో అక్షరాభ్యసాన్ని చేయించారు. ప్రయివేటుకు ధీటుగా సకల సదుపాయాలు కల్పించిన అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలను చేర్పించిన తల్లిదండ్రులకు ప్రోత్సహక బహుమతులు అందజేశారు. మాణిక్యారం రామాలయంలో ఏర్పాటు చేసిన అక్షరాభ్యసనం శాస్త్రోపేతవేతంగా నిర్వహించారు. వేద పండితుల మత్రోచ్ఛరణ మధ్య పిల్లల చేత అక్షరాలను దిద్దించారు. 22 మంది పిల్లకు అక్షరాభ్యసనం చేయించారు. పిల్లల చేత పలకలపై అక్షరాలు దిద్దించి సంబురాన్ని జరిపారు. ఈకార్యక్రమాలలో హెచ్ఎం మల్లేశ్వరారవు, ఎస్ఎంసీ చైర్మన్ ప్రమీళ మాజీ సర్పంచ్ కేలోత్ స్వప్న, స్పెషల్ ఆఫీసర్ నాగయ్య, కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యాయులు మంగీలాల్, కిషన్, బిక్కు, మురళి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సేవలు ప్రారంభం

**కారేపల్లి, మహా :** రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ సేవలను సోమవారం ప్రారంభమైనాయి. 1031 రైతు వేదికలలో వీడియో కాన్ఫరేన్స్ సేవలను ముఖ్యమంత్రి రేవంతర్‌రెడ్డి వర్చువల్ పద్దతిలో ప్రారంభించారు. కారేపల్లి మండలంలో అప్పాయిగూడెం, మాణిక్యారం రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సేవలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.సంపత్‌కుమార్, ఎంపీడీనో జీ.సురేందర్, ఏవో బీ.అశోక్‌కుమార్ పాల్గని మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ సలహా, సూచనలు, శిక్షణలు అందించడానికి ఏర్పాటు చేసిన రైతు వేదికలలో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో నిరంతరం శాస్త్రవేతల సలహాలు అందించటానికి వీడియో కాన్ఫరెన్స్ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. రైతులు నూతన సాగు పద్దతులు, సేంద్రియ వ్యవసాయం పద్దతులను అవలంభించి అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు.

# లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి



**ఖమ్మం,మహా:** లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి నేలకొండపల్లి రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి హాజరయ్యారు. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1034 రైతు వేదికల్లో నూతనంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీఎస్ కె. రామకృష్ణా రావు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల ఆశీర్వాదం లేకపోతే ప్రజా ప్రతినిధిగా రాణించలేమని, గ్రామ వార్డు సభ్యుల నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని చూపులు అవసరమని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారని, మనం అధికారంలో వచ్చే సమయానికి రైతుల ధాన్యం కొనలేని పరిస్థితి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని దుస్థితిలో రాష్ట్రం ఉండేదని, గత పాలకులు వరి వేస్తే ఉరి అనే స్థితి తీసుకొని వచ్చారని అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వంలో చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నదని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణి చేస్తున్నామని తెలిపారు. గత పాలకుల హయాంలో పెండింగ్ పెట్టిన బకాయిలను మెల్ల మెల్లగా చెల్లిస్తున్నామని అన్నారు. ఒక్కొక్క వ్యవస్థను ప్రభుత్వం బాగు చేస్తుందని అన్నారు. 9 రోజులలో రైతులకు 9 వేల కోట్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 70 లక్షల 11 వేల 984 మంది రైతులకు డబ్బులు బదిలీ చేస్తామని అన్నారు. రైతుల చేతిలో డబ్బులు ఉంటే పెట్టుబడి కోసం అప్పు చేయాల్సిన దుస్థితి రాదని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత్తు, రైతు భీమా, పరిహారం, బోనస్ కలిపి మొత్తం 18 నెలల్లో లక్షా 1 వేయి 728 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. గత పాలకులు చేసిన రుణమాఫీ, మనం చేసిన రుణమాఫీపై గ్రామాలలో చర్చ పెట్టాలని అన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని , మనం 8 వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అయ్యేలా చూశామని అన్నారు. దోపిడిదారులకు ధరణి చుట్టం ఐతే, భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం చేస్తున్నామని అన్నారు. ప్రజల చావుల మీద అధికారం రావాలని ప్రతిపక్షాలు కుటిల ఆలోచనలు చేస్తున్నా యని అన్నారు. గతంలో ఎప్పుడైనా సీఎం ఫాం హౌస్ దాటి వచ్చారా అని అన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధించామని, గతంలో దళితుల నుంచి ఒక మంత్రి ఉంటే తమ ప్రభుత్వ హయాంలో స్పీకర్ తో కలిసి 5 దళిత సామాజిక వర్గ సభ్యులు ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు.

## నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపాలి



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 16 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ, ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.వర్షాకాలంలో అధిక వర్షాలు సంభవించినపుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని ఇన్స్పెక్టర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.